


ఇలాంటి ఉత్తరం రాసి తననిలా జోక్ చేసేంతటి గర్ల్‌ఫ్రెండ్స్ ఎవరూ లేరు. మరి?

ఈ ఉత్తరాన్ని ఎవరు రాశారు?

ఎందుకు రాశారు?

పోనీ–తనను ఎగతాళి చేయటం కోసం తెల్సిన ఫ్రెండ్స్ ఎవరన్నా రాశారా?

నో అలా అనుకోటానికి వీల్లేదు. అంత క్లోజ్‌నెస్ ఎవ్వరితోనూ తనకు లేదు. బాయ్ ఫ్రెండ్స్ మాట అసలే లేదు.

తన పాతికేళ్ళ జీవితంలో, రూపుని చూసి ఎగతాళి చేసేవాళ్ళేకాని, తాళి కడతానని కళ్లెత్తి చూపుల పూవును ఈ కళ్ళలోతుల్లోకి వదిలిన వారు ఎవరూ లేరు.

మరి ఈ ఉత్తరం?

అంతా అయోమయం. అనుకోనివి జరగటమే జీవితం.

ఉత్తరాన్ని ఎన్నిసార్లు, చదివినా, వువ్వెత్తున్నరే ఆరాటం–

ముత్యాల్లాంటి గుండ్రని అక్షరాలు ముచ్చటగా వున్నాయ్. ఉత్తరంలోని ప్రతి పదం, అక్షరం, కామా, ఫుల్‌స్టాప్–ఉత్తరం మూసి కళ్ళు తెరిచినా, కళ్ళుమూసి ఉత్తరం తెరిచినా కన్పిస్తున్నాయ్, కంగారుపెట్టేస్తున్నాయ్.

తోటు కళ్ళు ఒక్కసారిగా మూసుకున్నాడు.

పెదాలు, నవ్వులతో మునగటంతో, పల్చటి పెంపలు గుంటలుపడ్డాయ్. నీలిమ అందంగా వుండదు. అందంగా వుండాలని ప్రయత్నించదు. ప్రయత్నించినా అలా వుండాలంటే సిగ్గు. అందాన్ని అదేపనిగా ఆరాధించే వాళ్ళని అసహ్యించుకుంటుంది. బాహ్య సౌందర్యం కన్నా, ఆత్మసౌందర్యం గొప్పదంటుంది.

"ఎదుటివారి బలహీనతల్ని, లోపాల్ని వేలెత్తి చూపించి, ఎలుగెత్తి చాటడం ఈ లోకం హాబీ" నీలిమ చెప్పే నిజమైన నిర్వచనం. "బొగ్గు బొమ్మకు చీర చుట్టినట్టుగా వుంది నీలిమ అవతారం"-ఓ ఫ్రెండ్ మ్యారేజ్ పార్టీలో, లక్ష్మి తనకు విన్పించేటట్టుగా మిగతా ఫ్రెండ్స్‌తో కామెంట్ చేసింది. పెద్ద జోక్‌లా మిగతా వాళ్ళందరూ పగలబడి నవ్వారు. కాని, నీలిమ తన ప్రక్కనే బాంబు పేలినట్టుగా ఫీలయ్యింది. చేసిన కామెంట్ తనమీదేనన్న అవమాన భారంతో క్రుంగిపోయింది.

తనను చూసి ఎవరు నవ్వినా ఒకేఅర్థంలో నవ్వుతారని నీలిమ రూఢీ చేసుకుంది.

అదే తన అందవికారం.

ఎవరు పిల్చినా ఫంక్షన్లకు, పార్టీలకు వెళ్ళకూడదని నిర్ణయించుకుంది. అలా వెడితే బురదలో తనంత తాను రాయి విసిరినట్టే అవుతుంది. చేతిలో ఉత్తరంతో ఆఫీసులో అడుగెట్టింది నీలిమ.

స్టెనో సుజాత ఎల్.డి.సీ మోహన్‌తో పకపక లాడుతోంది, పనిని ప్రక్కన పెట్టేసి.

**ఉత్తరాన్ని మడిచి వ్యానిటీబ్యాగ్‌లో పెట్టుకుంది నీలిమ. తనలో ఎన్నో మధురభావనలు. విశాలంగావున్నా ఎప్పుడూ ఇరుగ్గా, తనను బందీ చేసినట్టుగా వుండే ఆఫీసు ఇవ్వాళ నిజంగా విశాలంగావుంది. ఆఫీసులో వాళ్ళంతాతనకు ఆత్మీయులుగాకనిపిస్తున్నారు బయటికొచ్చిందినీలిమ..**

టక-టక-టక శబ్దంతో ఆఫీసు నిశ్శబ్దాన్ని చీల్చే టైప్‌రైటర్ మూగబోయి బోసిపోతూ వుంది.

ప్యూన్ యాదయ్య టోపీ సరిచేసుకుంటూ పెండింగ్ ఫైళ్ళన్నీ సరిచేస్తున్నాడు.

హెడ్ గుమాస్తా గుర్నాధం మూడవ విడత కాఫీని చప్పరిస్తున్నాడు పాలు తాగే పిల్లిలా.

క్యాషియర్ కామేశంవి వాచిన బుగ్గలా! అన్నట్టు కిళ్ళీలు కుక్కుతూనే వున్నాడు నోట్లోకి.

సుజాత, మోహన్‌లను చూస్తూంటే, మరో ప్రపంచం తన కళ్ళముందు కదలాడుతోంది– నీలిమకు.

కిటికీలోంచి ఆకాశం కత్తిరించిన నీలి ముక్కలా కన్పడుతున్నది. 'గ్రిల్స్' నించి లోపలికి రావడానికి వంకర్లు తిరిగిన సన్నజాజి తీగను చూస్తూంటే, జాజితీగకు, తనకూ అవినాభావసంబంధమున్నట్టు నీలిమకు హృదయంలో ఆలోచన.

అందమైన తీగకు పందిరెంత అవసరమో. అందమైన ఆడదానికి మగతోడూ అంతే అవసరం.

మరి ఈ తీగ అల్లుకోబోయే పందిరెవరో?

కాటుక రంగులో కాకిలా వుండే తనను చాటుగా ప్రేమించే ఓ దొండపండు ఎక్కడో వుంది.

అటు, ఇటు చూసింది.

తననెవరూ చూడటంలేదనుకుంది.

ఉత్తరంమడత మళ్ళీవిప్పింది నీలిమ.

ఆ ఉత్తరం తాకిడికీ, దాని అలికిడికీ ఏదో మొగ్గలు తొడిగే వింతపులకరింత చెంత జలదరింత.

ప్రియమైన నీలిమకు,

మిమ్మల్ని చాలారోజుల్నించి నేనెరుగుదును, కానీ, నేనెవరో మీకుమాత్రం తెలీదు. ఆశ్చర్యంగావుంది కదూ.


'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అంటారు సినిమాల్లో కథల్లో.

నల్లని మేఘాలలో తెల్లగా మెరిసే మెరుపులాంటిదే తొలిచూపుల్లో ఏర్పడే ప్రేమ.

ప్రేమిక జీవితానికి తొలివలపు వివాహ జీవితానికి వినూత్న మలుపు.

మీకు తెలీకుండానే మీరు నా ఆరాధ్యదేవత క్షమించండి. ఆడ, మగ కలయికనే ప్రేమని భ్రమసి, పెళ్ళికి భయపడే నకిలీ ప్రేమికులు ఎంతోమందివున్నారు.

"నేనుఅందమైనవాడిని" అని షా ఫ్రెండ్స్




అంటుంటారు. ఏదోయాక్టర్‌తో పోలుస్తారు. నేను ఆవిషయాలు పట్టించుకోలేదు. జీవితం ఎంత అశాశ్వతమైందో అంతకిన్నా రెట్టింపుఅశాశ్వతమైంది అందం.

చితిమంటల్లో బూడిదగామారేది ఆ అందమే కోడలు అందమైంది కావాలని, పెద్ద కట్నంతో రావాలని మాఅమ్మ, నాన్నల కోరిక. నామనసు వేరు. నే కోరుకునే సొగసువేరు అమ్మాయి ఎలావున్నా ఫర్లేదు. కాస్త కళగావుంటేచాలు. నిరాడంబరంగా, కానీ కట్నంలేకుండా పెళ్ళిచేసుకోవాలనే నిర్ణయం నాది. ప్రేమించి, ఆ అమ్మాయిచేత ప్రేమించబడి పెళ్ళిచేసుకోవాలనే ఆకాంక్ష నాది.

మిమ్మల్ని మీఆఫీస్ 'ప్రిమిసెస్' లో చూశా మా ఆఫీసు దారిలోనే మీ ఆఫీసు. మీ వెనకాలే

ఎన్నో రోజులు నడిచేను. అంతేకాదు రోజూ బస్‌స్టాప్‌లో మీ ప్రక్కనే నిలబడేవాడిని. అయినా మీరు నన్నెప్పుడూ కళ్ళెత్తిచూడ్లేదు. అదే నాక్కావలసిన వినయం. అందుకే మిమ్మల్ని నే పెళ్ళిచేసుక్కోవాలనుకుంటున్నాను.

మీకేమైనా అభ్యంతరమా ?

ముందు మనసులు విప్పుకోవాలికదూ ! అందుకే ఓపేర్పాటుచేసా.

వచ్చేఆదివారం సాయంత్రం ఆరుగంటలకు ట్యాంక్‌బండ్ మీద పార్కు చివరి బెంచి దగ్గరకురండి. నేనూవస్తాను. నన్ను గుర్తుపట్టడము ఏమంతకష్టంగావుండదు.

నే లైట్‌గ్రీన్ ఫుల్‌షర్ట్, బ్లాక్ ప్యాంట్ వేస్కునివస్తాను. మీరు ఎప్పుడూకట్టే ఆ చిలు




గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా
మిశ్రమంచేసి తయారుచేయబడినది.

నిర్మాత : శ్రీ బాలాజీ ప్రాడక్ట్స్

జనరల్ బజార్, సికింద్రాబాద్–3 ఫోను ఆఫీసు: 76409; ఫాక్టరీ: 74975

మీరు ఆంధ్రభూమి చదువుతున్నారు కదూ ! అయితే ఈ పోటీలో పాల్గొనండి

ఈ నెల మీకోరకు ప్రత్యేకమైన. సరికొత్త విజ్ఞానమైన క్విజ్ పవేశపెడుతున్నాం !

✻ గెలవండి రూ 8,000లు ✻ ఆల్ కరెక్టుకి రూ 7,000లు

★ అత్యధిక సంఖ్యలో ఎంట్రీలు పంపిన 4 గురికి రూ 1,000లు ★

★ ముందుగా ఆఫీసుకి చేరిన, గెలిచిన 30 ఎంట్రీలకి, బహుమతి సొమ్ముతో, 3 నెలలు "ఆంధ్రభూమి పత్రిక" ఉచితంగా పంపించబడును ★ ముగింపు తేది 28/2/81

★ ఎంట్రీ ఒక్కంటికి ఫీజు రూ 3.00 లు పంపండి

★ ఈదిగువ ఐదు ప్రశ్నలు వాటికి కొన్ని జవాబులు యివ్వబడినవి.
వానిలో మీకు నచ్చిన సమాధానాలు తెల్లకాగితంపై వరుస వ్రాసి పంపించండి

(1) ఆంధ్రభూమి పత్రికలో చాలా బాగుంటున్నాయి........కధలు/కార్టూన్లు/శీర్షికలు
(2) ఆంధ్రభూమి పత్రిక మెదులుతుంది..................ప్రతీయింట్లో/ప్రతీ చేతుల్లో/ప్రతీమనస్సుల్లో
(3) స్త్రీ. అన్నిరంగాల్లో విజయం సాధించాలంటే..........అధైర్యపడకూడదు/భయంచెందరాదు
(4) ప్రేమించుకున్న ప్రతీవారూ..............................పిరికివాళ్ళుకాకూడదు/పిచ్చివాళ్ళుకాకూడదు
(5) భార్యా–భర్తలమధ్య రాకూడదు.........................కలతలు/కలహాలు/కోపాలు

★ పోటీ నిబంధనలు : 1. విజేతలు తక్కువయున్నచో వారి వివరాలతో ఆంధ్రభూమిలో ప్రచురిస్తాము. 2. బహుమతి ఒకరికంటె యెక్కువయున్నయెడల అందరికీ సమానంగా పంచబడును 3. విజేతల లిస్టుకొరకు. 0-75 పైసలు స్టాంపులు పంపించండి. 4. S. B. I. లాకరులో సీలుచేయబడిన సొల్యూశిషన్‌తో సరిపడినవాటికి బహుమతి సమానంగా యివ్వబడును.

✻ మీ ఎంట్రీలు మనియార్డర్పు ఈ క్రింది అడ్రసుకే పంపించండి.

SRI LAKSHMI SRINIVASA ENTERPRISES.
SAMALKOT — 533 440 E.G Dt. (A.P.)
నిర్వహణ : పుట్టా శ్రీనివాసరావు బి.కాం.



## చెప్పులు

"ఏమిటండీ! అలా వున్నారు?" ఆశ్చర్యంగా అడిగింది తాయారు, తాతారావుని.

"ఏం చెప్పమంటావు. మన చెప్పుల కంపెనీ దివాళాతీసే రోజు వచ్చేసింది" నీరసంగా అన్నాడు తాతారావు.

"అదేం?" అంది తాయారు.

"ఇదివరకు సభలూ అవీ జరిగితే చెప్పులు విసిరేవారు. ఇప్పుడు అరటిపండు తొక్కలు విసురుతున్నారు." చెప్పాడు తాతారావు బాధగా.

—ఇ. నరసింహారావు (విజయవాడ)

పచ్చరంగు చీరె, అదే మ్యాచింగ్ బ్లవుస్, ఎప్పటిలాగే తలలోవిప్పారే ఓగులాబీతోరండి.

వివరాలు, విషయాలు ఎక్కువగా రాస్తే రేపు మాట్లాడుకుందుకు ఏమీ మిగలవు.

వస్తారుకదూ !

ప్రేమ పిపాసి (మీకుమాత్రమే)

రవి !

ఉత్తరాన్ని మడిచి వ్యానిటీబ్యాగ్‌లో పెట్టుకుంది నీలిమ. తనలో ఎన్నో మధురభావనలు

కారుమబ్బుల్లోంచి దూసుకొచ్చే విద్యుల్లతలా, తనలోకి విద్యుత్‌ను ప్రవహింపచేసిందీ ఉత్తరం.

విశాలంగావున్నా ఎప్పుడూ ఇరుగ్గా, తనను బందీచేసినట్టుగావుండే ఆఫీసుఇవ్వాళ నిజంగా విశాలంగావుంది. ఆఫీసులోవాళ్ళంతా తనకు ఆత్మీయులుగా కనిపిస్తున్నారు.

గ్రిల్స్‌నుంచి స్వాగతంపలికినట్టుగా తలలూపే సన్నజాజితీగ ఎంతో అందంగావుంది.

ఆఫీసుగడియారం ఐదుగంటలు కొట్టటంతో బయటికివచ్చింది నీలిమ.

రోడ్డుమీద నడుస్తూ వెనక్కి తిరిగిచూసింది సుజాత ఒక్కతే తనవెనకవస్తున్నది. బస్‌స్టాప్‌లో నించొని అటూ, ఇటూ చూసింది. అంతా లేడీసే కనిపిస్తున్నారు.

"అబ్బో ! ఆదివారంకానీ తమకు కనిపించరన్నమాట" మనసులో రవిని ఊహించుకుంది

ఊహల ఉయ్యాలని ఒక్కసారి ఆపేయ్యమంటూ-బస్ రయ్యిన దూసుకొచ్చింది, నీలిమని



## ఎయిర్

సభలో మంత్రి ముకుందంగారు ఉపన్యాసం దంచేస్తున్నారు.

"ఆయన మాట్లాడే మైక్ స్టాండ్ మీద 'ఎయిర్' అనే బోర్డు వుందేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు అప్పారావు, అచ్చారావుని.

"మంత్రిగారి వాగ్దానాలు గాలికి పోయేవేగా.....అదీ అర్థం" చెప్పాడు అచ్చారావు.

—వి. రామచంద్రరావు (దొండపాడు)

రమ్మన్నట్టుగా.

"ఆహా! ఏవుందిరా బాబూ! రంభా, ఊర్వశి, మేనక—ఈమె ముందు బలాదూర్!" బస్సులో కుర్రకారు కామెంట్స్.

నీలిమ హృదయం వాటిని లక్ష్యపెట్టలేదు.

* * *

ఇల్లు చేరింది నీలిమ.

"ఏంటేవ్ తల్లీ! ఈరోజు తొందరగా గూడు చేరావ్? సినిమా ప్రోగ్రామా?" తల్లి పార్వతమ్మ కొళాయి తిప్పుతూ అంది.

"అమ్మా నీలిమా! నీకేదో ఉత్తరం వచ్చినట్టుంది. రేడియో క్రింద పెట్టాను చూడు!" నీలిమ తండ్రి పరంధామయ్య పెరట్లో పొట్లపాదు సరిచేస్తూ అన్నాడు.

"అలాగే నాన్నా!"

ఎన్నడూ లేని ఉత్సాహం నీలిమలో ఒక్కసారిగా కన్పించటం అంతుపట్లేదు పార్వతమ్మకు.

రేడియో ఆన్‌చేసి, క్రింది ఉత్తరాన్ని లాగింది నీలిమ. ఫ్రమ్ అడ్రస్ 'మాధవి, తెనాలి' అని వుంది.

అబ్బ! ఎన్నాళ్ళకి రాసిందిది ఉత్తరం. ఇంకా కుమారిగా వుందో, శ్రీమతిగా మారిందో?

"వచ్చే నెల రెండో తారీఖు ఆదివారం నా పెళ్ళి. నీవు, అమ్మ, నాన్న తప్పక రావాలి. రాకుంటే నామీద ఒట్టే. అన్నట్టు నీ 'పప్పన్నం' ఎప్పుడు పెడతావ్ నీలిమా!"

ఆ ఉత్తరం చదివేక నవ్వొకుంది నీలిమ.

మాధవి పెళ్ళికి తప్పకుండా వెళ్ళాలి. వెంట రవిని కూడా తోడు తీసుకెళితే....?

'అతనెవరు నీలిమా?' అని మాధవి ఆశ్చర్యంగా తననడిగితే? తను గర్వంగా 'నా వుడ్ బీ....అంటే!' అప్పుడు మాధవి, మాధవితోపాటు ఫ్రెండ్ సర్కిల్ అక్కసుగా చూస్తారు.

వాళ్ళ కళ్ళలో అసూయా జ్వాలలే తన కంటికి కన్పించాలి. అది తనకు పగ, ప్రతీకారం కాదు.

అవమాన భారంతో కృంగిపోయిన ఈ నల్లపిల్ల, తెల్లమల్లియలాంటి హృదయానికి ఉపశమనం.

"ఎవరమ్మా ఉత్తరాన్ని రాసింది?" పరంధామయ్య ప్రశ్న.

"మాధవి. వచ్చే నెల రెండో తారీఖు దాని పెళ్ళట! మన ముగ్గుర్ని రమ్మని రాసింది".

"నీకన్నా చిన్నదే కదా మాధవి. దానికి పెళ్ళవుతుంటే తగుదునమ్మా అంటూ వెళ్తావుటే, అక్కడ నవ్వులపాలు కావటానికా!"

"ఆ విశాఖపట్నం సంబంధంవాళ్ళు పెళ్ళిచూపులకొచ్చి వెళ్ళారు. వెళ్ళి ఏ విషయం ఉత్తరం రాస్తామన్నారు. అక్కడ్నించి ఉత్తరం లేదు పత్తరంలేదు. అసలు దీనికి జన్మలో పెళ్ళయే యోగ్యత వుందో లేదో!" పార్వతమ్మ రుసరుసలాడింది.

పాతికేళ్ళు పైబడా కూతురుకు ఇంకా పెళ్ళి [illegible] గూడు కట్టుకుంది.

"నా పెళ్ళికేం తొందరని ఇప్పుడు. దాన్ని గురించి మీకేం దిగులు అక్కర్లా" విసురుగా, కోపంగా అంది నీలిమ.

పార్వతమ్మ వంటింట్లోకి, పరంధామయ్య వసారాలోకి వెళ్ళిపోయారు.

నీలిమ తన గదిలోకెళ్ళి తలుపేసుకుంది.


వరముల బలహీనత గుప్తరోగములు చర్మ వ్యాధులు. మొలలు సెక్స్ బలహీనతలకు ఉత్తమ చికిత్స చేయబడును. పెండ్లిముందు పెండ్లి తర్వాత యవ్వన విషయాలతో సంప్రదించండి.



**Dr. Z. H. ROY (Govt. Regd.)**

Dr. K. Kesava Rao (Govt. Regd)

**ఆసియా క్లినిక్**

ఆర్. టి. సి. క్రాస్‌రోడ్, సంధ్యటాకీస్ ఎదుట, హైద్రాబాద్–500020.

బ్రాంచి : కృష్ణాటాకీస్‌వద్ద, కడప.

## హిప్నాటిజం నేర్చుకోండి

హిప్నాటిజం మాయకాదు మంత్రమూ కాదు. ఫిజిక్సు, కెమిస్ట్రీలవలె అదికూడ ఒకశాస్త్రం. నేర్చుకోవాలనే సంకల్పంవుంటే చదువుకున్న ప్రతీవారు దీనిని నేర్చుకోవచ్చు.

హిప్నాటిజం వల్ల మీపిల్లల దురలవాటు మాన్పించవచ్చు. పరీక్షలంటే భయం పోగొట్టవచ్చు. చదువుయందు శ్రద్ధకలిగించవచ్చు. జ్ఞాపకశక్తి వృద్ధి చేయవచ్చు. నటన, సంగీతం నేర్చుకునే వారి కంఠస్వరాన్ని చక్కబరచవచ్చు.

మిమ్మల్ని మీరు బాగుచేసుకోవచ్చు. రోగులకు బాధలను నయం చేయవచ్చు. వినోద ప్రదర్శనలు ఇవ్వవచ్చు. పేరు, డబ్బు సంపాదించవచ్చు.

మీమీద మీకు నమ్మకం వుందా? వుంటే మీరు హిప్నాటిజం నేర్చుకోగలరు. మీ మీద మీకు నమ్మకం లేకపోతే హిప్నోథెరాపీ మీకు ఆత్మవిశ్వాసాన్ని కలుగచేయగలదు.

హిప్నాటిజం స్వయంగా గాని పోస్టుద్వారా గాని నేర్చుకోండి. ఆదివారములు స్వయంగా సంప్రదించండి. పోస్టుద్వారా వివరములకు రు 5/-లు ఎమ్.ఓ. చేయండి.

**డాక్టర్ వాసూస్ హోమియోపతీ & హిప్నోథెరాపీ హాస్పిటల్**

శారదా ఎంటర్‌ప్రైజస్. వైశ్యాహాస్టలు ఎదుట. కాచీగూడ చౌరస్తా. హైదరాబాద్-500027

(CA-1004)

బ్యాగ్‌లోనుంచి ఉత్తరాన్ని మళ్ళీ తీసింది. చదూకుంది. దాచింది.

"ఆదివారం ఎప్పుడు ?" కేలండర్ కేసి ఆతృతగా చూస్తున్నది.

"వ్వాట్! ఎల్లుండా ?"

ఆనందం పొంగిపోయింది.

* * *

ఆదివారం సాయం సంధ్యా సమయం. హుసేన్‌సాగర్ తళతళలాడే నీటితో, కళకళ లాడే అందమైన జంటలతో శోభాయమానంగా వుంది.

'విద్యుత్ స్తంభాలు' తమ 'విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్నాయ్.

రోడ్డుమీద నీలిమ చూపులు వెళ్తున్న వాహనాలకన్నా వేగంగా పరుగెడుతున్నాయ్.

లైట్ గ్రీన్ ఫుల్‌షర్ట్, బ్లాక్ ప్యాంట్ వేస్కున్న వాళ్ళెవరూ కనుచూపు మేరలోకూడా కన్పించటంలేదు.

ఒకవేళ ఎవరైనా అభాసుపాలు చేయ టానికి అలారాసారా ? అనుకుంటూ టైం చూస్కుంది నీలిమ.

"ఆరున్నర"—

నీలిమలో ఆతృత, ఆరాటం, ఆనందం సమపాళ్ళలో ఉన్నాయ్.



**డబ్బు**

బ్యాంక్ ఏజెంట్ రంగనాధ్‌తో మాట్లాడుతున్నాడు పుల్లయ్య.

"మీరు రోజూ అంత డబ్బు చూస్తూంటారుకదా, మీకేమనిపిస్తుంది ?" అడిగాడు పుల్లయ్య ఆసక్తిగా.

"ఎప్పుడు దొంగలొచ్చి దోచుకు పోతారోనని భయబడి చస్తూవుంటాం" అన్నాడు ఏజెంట్ రంగనాధ్.

—జి. త్రినాధ్ ప్రసాద్ (రాజమండ్రి)




నూతన యవ్వనం పొందండి, సంతానవంతులుకండి !


చర్మవ్యాధుల నుండి విముకులుకండి !

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవాధులకు అద్భుత చికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జినందు ఉ॥ 9 నుండి సా॥ 6-30 వరకు కాలింపు కలదు.

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు, పార్కురోడ్, గుడివాడ-521301. ఫోన్స్: 522. 540







గ్రీన్ ఫుల్‌షర్ట్, బ్లాక్‌ప్యాంట్‌కై "వెతుకులాట"—ఆమెచూపుల్ని పరుగెత్తించే "నున్నటి బాట"

హుసేన్‌సాగర్ నీళ్ళలో ఆకాశం ఉయ్యాలి ఊగుతున్నది. 'యూ' షేప్‌లోఉన్న చందమామ గమ్మత్తుగావుంటే, మత్తుగా కళ్ళు మూసుకుంది. నీలిమ—

ప్రియుడి నిరీక్షణలో ఏదో 'చిత్రమైన చిరాకు'— ఆమె మనసులోని 'ఆనందానికో చిగురాకు'

చిన్న చిన్న రాళ్ళను ఏరి నీళ్ళలోకి విసిరేస్తున్నది నీలిమ.

"హాయ్"—

ఆపవ్వడి విన్పించగానే వెనక్కి తిరిగిచూసింది. ఆ కళ్ళు ప్రేమపూర్వకంగా నీలిమని తడిమేస్తున్నాయ్.

లైట్ గ్రీన్ ఫుల్‌షర్ట్, బ్లాక్‌ప్యాంట్—

ఆకర్షణీయమైన కళ్ళు, ఎత్తైన చెంపలు, చెవులమీదకు క్రాపు-అందమైనవాడే—

నీలిమ నేత్రాలు దివ్వెలుగా వెలిగాయ్.

ఆనందాన్ని, ఆరాటాన్ని, సిగ్గు, భయం గ్రహణం పట్టేశాయి. నీలిమగొంతు వణికింది. అప్రయత్నంగా చేతులకు చెమటలుపోశాయ్. గుండెలెందుకో గుబగుబ మంటున్నాయ్. అస్థిమితంగా అటుఇటు కదిలింది.

భయంతో, సిగ్గుతో ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు.

సంభాషణ పెరిగింది—వెలుతురు తరిగింది. మాటలు రకరకాల విషయాల్లోకి వెళ్ళాయ్. క్రమంగా ఇద్దరూ ఓ చోట కూర్చున్నారు.



**కోతి**

"టైలర్ అంటే ఏమిటి?" అడిగారు మాస్టారు.

"కోతిఅండి" అన్నాడు బాబు.

"అదేమిటి?"

"టైల్ అంటే తోక. టైలర్ అంటే తోక కలిగినది.... కోతి...." చెప్పాడు బాబు.

—వి. రామచంద్రరావు (దొండపాడు)

"ఇంతలేట్ చేసారేం?" ఆర్డర్ వేస్తున్నట్టు అడిగింది నీలిమ.

వాళ్ళ సంభాషణలువినే కామోసు భయం, సిగ్గు చెట్టాపట్టా లేసుకుని పారిపోయాయి.

మాటలు మారిపోతున్నాయి-మనసులు కలిసిపోతున్నాయ్.

———————— !!

—————— !!

———— !!

—— !!

ఆమె మెడని అతని చేయి చుట్టేసింది పాములా.

"రవీ"—నీలిమ చిన్నగా పిలిచింది.

"ఊఁ"—

"ఏవయినా కమ్మని కబుర్లు చెప్పు!!"

అతని చేతులు మెడమీదనించి మెల్లిగాజారి ఎక్కడో ఆగిపోయాయి.

ఆ చేతులు నెట్టేయడానికి నీలిమ మనస్సు అంగీకరించలేదు. కారణం—

కాకి. అని వెక్కిరించిన ఈ లోకాన్ని తను ఎదుర్కోవాలంటే రవి తనవాడు కావాలి—వికి తను జోడుగా కుదరాలి.

మరి లోకం "కాకి ముక్కుకు దొండపండు అంటే?"—ముందుగా ఊహించుకుని బాధపడటం అవివేకం.

"నే నిన్ను పెళ్ళిచేస్కుంటా నీలిమా"-!!

ఆకాశంఅంత పందిరి, భూమండలమంత ట,—అనే నీలిమ కళ్ళలో ప్రస్తుతం కదలాడే ంగుల నీడలు.

పెళ్ళిగురించి, తమ జీవితంగురించి, పెద్దల అంగీకారం గురించి ఇంకా ఇంకా.... ఏవేవో మాట్లాడుకున్నారు.

అతను లేచాడు-ఆమె లేచింది.

బిర్లా మందిర్ స్వామి సన్నిధిలో ఏడడుగులు నడిచారు ఇద్దరూ-మంగళవాద్యాలు లేకుండానే "మంగళసూత్రం" కట్టాడతను.

గాలిరాని గది వారి "శోభనంగది"-వారి ఉచ్ఛ్వాస, నిశ్వాసలే అగరొత్తుల పరిమళాలు.

కాలం ఆగదు-వయస్సులూ ఆగవు.

అనుభవాల్ని మూటకట్టుకున్నట్టుగా నీలిమ కళ్ళు మత్తుగా మూతలు పడ్తున్నాయ్.

"రవీ !!"-

"ఊఁ"-

"నే ఇంటికి వెళ్తాను"

"ఈ రోజునించి నువ్ ఈ ఇంటి ఇల్లాలివి. మీ నాన్న ఇంటికి అప్పుడే ఏం తొందర. ఇంటికి దీపం ఇల్లాలంటారు. మరినీవెళ్ళిపోతే నాకంతా చీకటే"

అతని నుదుటిమీద ముద్దెట్టుకుంది నీలిమ.

"నాన్నకి, అమ్మకినచ్చచెప్పాలి. ఎంచక్కా ఆనందింపచేయాలి పెళ్ళి కాదూ తన కూతురుకు అనుకున్న మా అమ్మని ఆనందసాగరంలో ముంచెయ్యాలి"

"కాపోతే కాస్త భయం"

"ఏంటి! నీలిమా?"

"అనుమతి లేకుండా పెళ్ళి చేస్కున్నందుకు"

"నే సరిచేస్తాగా, అల్లుడిగా"

నీలిమ వాడిపోయిన చీరెని, రేగిపోయిన వెంట్రుకల్ని సరిచేసుకుని బయటికొచ్చింది.

పూరికే వచ్చినట్టుందిగామోసు 'చంద్రుడు' పీకలదాకా తాగేసి మబ్బులచాటున నిద్దరోతున్నట్టున్నాడు.

బాగా చీకటిగా వుంది.

ఆటో పిలిచింది-ఇల్లుచేరింది.

"ఎక్కడికెళ్ళావమ్మా నీలిమా? నీ గురించి మేమంతా గాభరాపడ్తుంటే" కన్న తండ్రి హృదయం, కన్న తల్లి ప్రేమ.

"సినిమాకెళ్ళా నాన్నా కరెంటుపోయింది. చాలాసార్లు. లేటయింది"

భోంచేసి తన రూంలోకొచ్చి పడుకుంది నీలిమ.

* * *

"నీలిమగారూ మీకు రిజిష్టర్ పోస్ట్ ఉత్తరం" ఎప్పుడూ ఉత్తరాలిచ్చే పోస్ట్‌మాన్ కేక.

సంతకం చేయించుకుని నీలిమకు ఉత్తరం ఇచ్చాడు పోస్ట్‌మాన్.

ఆ కవరుమీద దస్తూరీని సులభంగా గుర్తుపట్టింది నీలిమ.

"వారం రోజుల్నించి చెప్పా పెట్టకుండా వెళ్ళి, ఇవ్వాళా ఉత్తరంరాసేది రవీ"మనసులో అనుకుంటే. కట్ చేసింది కవర్ని.

ప్రతిరోజూ రూం వైపువెళ్ళి చూసిరావటం




నరముల బలహీనత గుప్తరోగములకు ఉత్తమ చికిత్స! సుఖదాంపత్య జీవితమునకు, సుఖ దీ చర్మవ్యాధులకు సంప్రదించండి 40 సం॥ల అనుభవం గల ప్రఖ్యాత సెక్స్ వైద్యులు

Dr B. H. HANUMANTHA RA (Govt. Regd.)

ప్రతినెల నెల్లూరు - అజంతా లాడ్జిలో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు.

ఆశా క్లినిక్

విజయటాకీస్ వద్ద, విజయవాడ—2



మీకు బేబీ బొమ్మ కావాలా




ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో, నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మాసలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ-పురుష సంభోగదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రామాలయంవీధి, తెనాలి-2.

2వలైను కేదారేశ్వరపేట, విజయవాడ-3.

# ఒకసారి ఏమయిందంటే....

## పెద్ద సంగీత విద్వాంసుడు!


**జీవితంలో ఎన్నెన్నో సంఘటనలు జరగుతుంటాయి! అయితే వాటిలో కొన్ని మాత్రమే గుండె పొరల్లో భద్రంగా పదిలపరచబడతాయి ఆ పొరల్ని ఛేదిస్తే అనిర్వచనీయమైన అనుభూతి మిగుల్తుంది!**

అవి నేను గుంటూరులో బి.ఎల్. చదువుతున్న రోజులు. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం అనుకుంటాను. నాకు చాలా దగ్గర స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళాను.

ఉదయం పదిగంటలైంది. ఇంకా పెళ్ళితంతు మొదలు కాలేదు. పెళ్ళి పందిరంతా సందడిగా వుంది. నా స్నేహితురాళ్ళంతా ఎవరి కబుర్లలో వాళ్ళు మునిగి వున్నారు.

మైకులో "శివశంకరీ" పాటలో ఘంటసాల గొంతు మృదు మధురంగా వినవడుతోంది. పాట వింటున్న నేను అనుకోకుండా ముందు వరుసలో కూర్చున్న వ్యక్తివంక దృష్టి సారించాను. అరవై ఏళ్ళుండ వచ్చేమో! పాటలో లీనమై, తన్మయత్వంతో వూగిపోతున్నాడాయన! ఘంటసాల పాటలోని వాయిద్యాల కనుగుణంగా తొడపై తాళం వేస్తూ, లయబద్ధంగా తల వూపుతూ.... మొత్తానికి చాలా గమ్మత్తుగా వున్నాడాయన.

ఆయనలా చూస్తుంటే.... నాకు నవ్వాగలేదు! స్నేహితురాళ్ళకికూడా ఆ దృశ్యం చూపాను!




"పెద్ద సంగీత విద్వాంసుడు బయల్దేరాడంటూ" పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతున్నాం మేమంతా! ఇంతలో అక్కడే వున్న పెళ్ళి కూతురు అన్నయ్య మా దగ్గరకు వచ్చి మా నవ్వుకు కారణం తెలుసుకుని, ఆయనెవరో మాకు చెప్పేసరికి నిర్ఘాంతపోయి, సిగ్గుతో కుంచించుకుపోయాం!

ఒక్కసారిగా ఆయన వద్దకు వెళ్ళి పాదాలు పట్టుకుని క్షమించమని అడిగేయాలన్నంత ఆవేశం కలిగింది మాకందరికీ! ఇంతకీ ఆయనెవరో కాదు! అహోరాత్రులు కృషి చేసి "శివశంకరి" పాటకు జీవం పోసిన సంగీతనిధి 'పెండ్యాలగారు'.

—యం. అనూరాధామోహన్

(మార్కాపురం) *

---

వారం రోజుల్నుంచి నీలిమకు డైనందిన కార్యక్రమమైంది.

వచ్చిన ఉత్తరం ఎక్కడినించా, అని మోహన్, సుజాతలు ఆఫీస్ ఫైళ్ళని ప్రక్కన పెట్టేసి గుసగుసలు.

ఉత్తరాన్ని బయటకు లాగింది.

ప్రియమైన నీలిమకు,

క్షమాపణలతో రవి.

"ఆ రోజు అంటే ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు మీకురాసిన ప్రకారం నే రాలేక పోయాను. మా ఫ్రెండ్ ఒకతనికి యాక్సిడెంట్ అయితే హాస్పిటల్లో జేర్పించి ట్రీట్‌మెంట్ చేయించేసరికి తొమ్మిదైంది.

వెంటనే 'ట్యాంక్‌బండ్' పార్క్ కొచ్చేసరికి మీరులేరు.

ఆరుగంటలకొచ్చి, నా గురించి నిరీక్షించి బోర్ ఫీలయ్యి వెళ్ళిపోయారని నేననుకుంటున్నాను".

.... .... .... .... .... .... ....

.... .... .... .... .... .... ....

ఇకపైన ఉత్తరంలోని అక్షరాలు నీలిమకు కన్పించలే-తలలో డైనమైట్ బ్రద్దలైనట్టుగా, గుండెలమీద రైళ్ళు పరుగెడుతున్నట్టుగావుంది.

"గిల్స్"లోంచి తొంచిచూసే సన్నజాజీ తీగ పాములా బుసలు కొడ్తున్నట్టుగా వుంది.

తలనొప్పిగా వుందని ఆఫ్ డే లీవుపెట్టి, ఆదరాబదరా ఆటో ఎక్కింది.

శోకవం గదిలా వాడుకున్న రూం దగ్గర దిగింది అక్కడ.

"తాళంకప్ప" 'వెకవెక'మని వెక్కిరించింది.

ప్రక్కన గుడిసెవాసులు చెవులు కొరుక్కుంటున్నారు నీలిమనుచూసి.

"రవి ఎక్కడ?" నీలిమ అరుపు, అక్కడి ఆకాశంలో మెరుపు.

"రవి కాదమ్మగారూ గిక్కడ వున్నాయన పేరు" ఒక కంఠం.

"దొంగ పేరిగాడు, గలీజ్ సాలెగాడు" మరో కంఠం.

నిన్న పోర్లను (కన్నెపిల్లలను) ఈ రూం కాడ సతాయిస్తావుంటే పోలీసోళ్ళు పట్టుకుపోయారు.

రవి స్థానంలో పేరిగాడా? ఎలా జరిగింది



### నిద్ర

డాకర్ దగ్గర కెళ్ళాడు భద్రయ్య.

"నీఆరోగ్యం పూర్తిగాచెడిపోయింది నేనిచ్చిన మందులు వేసుకుని తొమ్మిదయ్యేసరికి నిద్రపోవాలి.... తెల్సిందా?" అన్నాడు డాక్టర్.

"ఎన్ని మందులు వేసుకున్నా నాకు క్రికెట్ అంకె తెలిసే వరకూ నిద్రపట్టదండీ...." వినయంగా చెప్పాడు భద్రయ్య.

—కె. చల్లారాం (కొవ్వూరు)

ఈ మోసం?" మనస్సులో అనుకుంది నీలిమ.

జైల్లో పెరిగాడి అంతరాత్మ.

"నువ్! ఓ కన్నెపిల్ల శీలాన్ని పాడు చేయటం చాలాతప్పు. ఆ రోజు రవి పోస్టాపీసులో రాస్తున్న ఉత్తరాన్ని వెనకనించి అంతా చదవటం పొరపాటు—ఇంత అనర్థానికి గ్రహపాటు"

అడ్డదిడ్డంగా మాట్లాడే అంతరాత్మకి జోల పాటపాడుతూ తనూ నిద్రలోకి ఒదిగిపోయాడు 'కటకటాల పెరిగాడు'.

కానీ నీలిమ ఆలోచనలకు అంతరాయం కలుగలేదు.

మనిషిని పోలిన మనుషులే వుండగా, డ్రస్‌నే పోలిన డ్రస్ వేసుకురావటంలో ఆశ్చర్యం లేదు-నీలిమ ఆలోచన.

నీలిమ కళ్ళుచుట్టూ మనక చీకటి వెక్కిరిస్తున్నది.

ఎక్కడో చిన్నపాప ఏడుపుకి ఉలిక్కిపడింది.

బయలుదేరింది వేగంగా.

ఇంకా వేగంగా ట్యాంక్‌బండ్ కేసి.

"నీలిమా! నీకేం భయంలేదమ్మా. నువ్ చేసినతప్పు. నీకు జరిగిన అన్యాయం ఎవ్వరికీ తెలియనివ్వక నా కడుపులో నిన్ను దాచుకుంటా" అనుకుంది కామోసు హుసేన్‌సాగర్ మరి? నీలిమ!!

*


## నవశకానికి నాంది

జాతీయ సమైకతను ప్రబోధిస్తూ కులాంతర వివాహం ఇతివృత్తంగా సహజకవి సముద్రపు శ్రీ మహావిష్ణు రచించిన గేయ కావ్యం 'నవశకానికి నాంది' డాకరు బెజవాడ గోపాలరెడ్డి ప్రొఫెసర్ అర్ కె. యార్లే డాకరు దాశరథి, డాకరు శ్రీమతి పి యశోదా రెడ్డి, శ్రీ జె వీరాస్వామిగార్ల సందేశాలు అభిప్రాయాలతో ఆకర్షణీయమగు త్రివర్ణ ముఖచిత్రంతో వెలువడింది

గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యగారిచే ఆవిష్కరింపబడింది.

సైజు 1/8 డెమ్మీ, పుటలు మొత్తం 80

వెల: రూ. 9—50

పుస్తకము ధర మనియార్డరుద్వారా పంపిన పుస్తకము పోసుద్వారా పంపబడును.

కాపీలకు:

సముద్రపు శ్రీ మహావిష్ణు

రిటైర్డ్ రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్

43/24, నరసింగరావు పేట,

కర్నూలు (ఆం. ప్ర.) 518 004

(సిఎ - 973)

డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైదశవిద్వాన్. వైద్యశిరోమణి. సెక్స్ స్పెషలిస్టు.

వివాహము వాయిదా వేయనవసరములేదు.



నా సత్ప్రయోగ శీఘ్రస్ఖలన. బలహీనత. నరములం. ములకు ఆయుర్వేదచికిత్స. పోసుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్. 1001.

ఫోన్: 700. —తెనాలి

ప్రఖ్యాతి చెందిన!

ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు

★ ఫుల్‌వాయిల్, అఫ్‌వాయిల్ చీరలు

★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు

★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు

★ స్కూలు యూనిఫారంలు _ వగైరాలకు

విజయ షో రూమ్

ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్

J.D. హాస్పటల్ రోడ్డు,

గవర్నరుపేట........విజయవాడ-2.

MeenuMix®

● అన్ని పనులకూ పొందేటట్టు సింగల్ బ్లేడ్ అమర్చబడిన మిక్సి ఇది ఒక్కటే.

● ఇది రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ జారులతో కూడినది.

● ఇది 4 స్పీడ్ ఇంపింగ్‌లలో ఆర్.పి.ఎం. పద్ధతితో వేగంగా చలించేటట్టు యోజింపబడినది. నిధానంగానూ, మధ్యమ, మరియు అతి వేగంగానూ దీని పరుగు.



మీనుమిక్స్

నేతులకు శ్రేష్ఠతగల జోడి.

Meenu Equipments Coimbatore 641 009

డిస్ట్రిబ్యూటర్స్ (తెలంగాణా & రాయలసీమ)

విజయ్ ఏజన్సీస్ 444/7

హైదరాబాదు-44 ఫోను: 63538

ARIES ME 780.81.